E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 21 -05-2025 (వారం) బుధవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



పెంచిన హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీల సవరణ » 2లో

భారీ నష్టాల్లో సూచీలు: సెన్సెక్స్ 873 పాయింట్లు డౌన్.. 24,700 దిగువకు నిఫ్టీ » 4లో



చెన్నైకి పదో ఓటమి.. విజయంతో ఐపీఎల్ 18ను ముగించిన రాజస్థాన్ » 6లో



టాలీవుడ్‌లో మరో ఆసక్తికర వెబ్ సిరీస్.. ట్రైలర్ వచ్చేసింది! » 5లో



హ్యుందాయ్ ఐ20లో కొత్త వేరియంట్లు » 4లో



# విచారణకు రండి

## కేసీఆర్‌కు ,హరీశ్‌రావు, ఈటలకు నోటీసులు జారీ చేసిన కాళేశ్వరం కమిషన్

*కేసీఆర్‌కు 5న విచారణకు హాజరుకావాలన్న పీసీ ఘోష్ కమిషన్ , 6న హరీశ్, 9న ఈటల రావాలని పిలుపు ,కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకల ఆరోపణలపై విచారణ జరుపుతున్న కమిషన్, వ్యక్తిగతంగా హాజరు కావాలని సూచన.. వారు కోరితే వర్చువల్‌గా విచారించేందుకూ అవకాశం,సహజ న్యాయసూత్రాల మేరకు వారి వాదనలు వినాలని నిర్ణయించిన కమిషన్ ,తుది నివేదికలో చేర్చే యోచన*



ఈ కబురు, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న విచారణలో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న సంగతి తెలిసిందే. కాగా ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులు, ఇతరులను కమిషన్ విచారించింది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావుకు నోటీసులు జారీ చేసింది. జూన్ 5వ తేదీన విచారణకు హాజరుకావాలని తెలిపింది. బీఆర్ఎస్ హయాంలో మంత్రులుగా పనిచేసిన హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు సైతం నోటీసులు ఇచ్చింది. ముగ్గురికీ వేర్వేరుగా మూడు పేజీలున్న నోటీసులను మెసెంజర్ ద్వారా అలాగే రిజిస్టర్ పోస్టులోనూ పంపింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని సూచించింది. జూన్ 6న హాజరుకావాలని హరీశ్‌రావుకు, 9వ తేదీన రమ్మని ఈటల రాజేందర్‌కు తెలిపింది.

**ఇప్పటికే పలువురి విచారణ పూర్తి**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని అనుమానిస్తున్న ప్రభుత్వం, సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించేందుకు గత ఏడాది మార్చిలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. బరాజ్‌ల నాణ్యతపై కూడా విచారించాలని సూచించింది. దీనిపై దాదాపుగా విచారణ పూర్తి చేసిన కమిషన్, రెండుమూడు రోజుల్లో నివేదిక ఇచ్చేందుకు సిద్ధమవుతోందని భావిస్తున్న తరుణంలో.. కమిషన్ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

తరువాయి 2లో

## కిమ్స్-ఉషాలక్ష్మి బ్రెస్ట్ సెంటర్‌ను సందర్శించిన మిస్ వరల్డ్ పోటీదారులు



భారత్‌లో 18 ఏళ్లుగా రొమ్ము క్యాన్సర్ చికిత్సకు కృషిచేస్తున్న డాక్టర్ రఘురామ్ సేవలను ప్రశంసించిన జూలియా మార్లీ

త్వరగా గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చన్న డాక్టర్ రఘురామ్

ఈ కబురు,హైదరాబాద్: భారతదేశంలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ, ఈ రంగంలో సేవలందిస్తున్న ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్, కిమ్స్ - ఉషాలక్ష్మి సెంటర్ ఫర్ బ్రెస్ట్ డిసీజెస్‌ను మిస్ వరల్డ్ పోటీదారులు కొందరు సందర్శించారు.

వీరికి కిమ్స్ గ్రూప్‌ఆఫ్ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ, "మా ఆస్పత్రిని సందర్శించిన మిస్ వరల్డ్ 2025 ప్రతినిధులందరికీ సాదర స్వాగతం. డాక్టర్ రఘు రామ్ చేపట్టిన ప్రతి పని 100% విజయాల రేటుతో చేస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాలుగా ఆయన్ను నేను దగ్గరగా చూస్తున్నాను. మాతృ ప్రేమ, మాతృభూమి పట్ల ప్రేమ అతనిని యూకే నుంచి భారత్‌కు తిరిగి తీసుకొచ్చింది, అక్కడ ఆయన అనేక ఆవిష్కరణాత్మక కార్యక్రమాల ద్వారా క్యాన్సర్ చికిత్స తీరును సమూలంగా మార్చాలన్న లక్ష్యంతో కృషిచేస్తున్నారు. ఆయనకు శుభాకాంక్షలు. దేశానికి ఆయన చేసిన అందమైన సేవలకు మరిన్ని విజయాలు దక్కుతాయి" అని ఆకాంక్షించారు. మిస్ వరల్డ్ 2025 బృందానికి మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్మన్, సీఈఓ మిస్ జూలియా మోర్లీ నేతృత్వం వహించారు. గత 18 సంవత్సరాలలో ఉషా లక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్, కిమ్స్-ఉషాలక్ష్మి బ్రెస్ట్ డిసీజ్ సెంటర్ కిమ్స్ ఆస్పత్రుల ద్వారా చేసిన సేవలను కొనియాడారు.మోదీ పీవోకే విషయంలో ప్రపంచ దేశాలకు ఓ సందేశాన్ని పంపించారు. అదే సమయంలో పాక్‌కు గట్టిగా బదులివ్వాలని త్రివిధ దళాలకు ఆదేశాలివ్వడం సంచలనంగా మారింది.

తరువాయి 2లో

## సీఎం రేవంత్ రెడ్డితో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ..



ఈ కబురు: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ అయ్యారు. చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ వలెరీ ఖుజ్కవ్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రష్యా కాన్సుల్ జనరల్‌కు శాలువ కప్పి సత్కరించారు. అనంతరం కీలక అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది.

తరువాయి 2లో

» 2లో

## రేవంత్ కాళ్లు మొక్కిన ఐపీఎస్ అధికారి శరత్.. తెలంగాణ సర్కార్ సీరియస్

*ఈ కబురు: ఐపీఎస్ అధికారి శరత్‌పై తెలంగాణ సర్కార్ సీరియస్ అయింది. నిన్న(సోమవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేటలో పర్యటించారు.*





## బైడెన్‌కు క్యాన్సర్ సోకితే ఎందుకు రహస్యంగా ఉంచారు?: ట్రంప్

**అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు క్యాన్సర్ నిర్ధరణ ఆలస్యం కావడాన్ని ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశ్నించారు.**

ఈ కబురు:అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కు క్యాన్సర్ నిర్ధరణ అయిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బైడెన్‌కు క్యాన్సర్ సోకిందనే విషయాన్ని ఆలస్యంగా బయటపెట్టడాన్ని ఆయన ప్రశ్నించారు. విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. బైడెన్‌కు ప్రొస్టేట్ క్యాన్సర్ నిర్ధరణ అయినట్లు ఆయన కార్యాలయం ఆదివారం ప్రకటించింది. ఈ క్యాన్సర్‌ను గ్లీసన్ స్కోరింగ్ సిస్టమ్‌ను ఉపయోగించి అంచనా వేస్తారు. ఇందులో బైడెన్ స్కోరు 9 ఉన్నట్లు కార్యాలయం తెలిపింది. దీనిపైనే తాజాగా ట్రంప్ మాట్లాడుతూ.. '

» 3లో

## పాక్‌పై చిన్నపాటి యుద్ధమన్న ఖర్గే.. మండిపడిన భాజపా

*పహల్గాం దాడికి సంబంధించి ఇంటెలిజెన్స్ నివేదిక అందిన తర్వాతే కశ్మీర్ పర్యటనను ప్రధాని రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మరోసారి ఆరోపించారు.*



తరువాయి 2లో

## జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే: మంత్రి పొంగులేటి

ఈ కబురు:భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవుతాయని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. అందుకోసం 6 వేల మంది సర్వేయర్లను కొత్తగా నియమిస్తున్నట్లు చెప్పారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రతి సర్వే నెంబర్ ను తెలిపేలా భూములకు భూదార్ కార్డులు ఇస్తామని ఈ సందర్భంగా చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పేద వారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని సూచించారు.రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3 వేల 5 వందల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి తెలిపారు.దేశానికే రోల్ మోడల్ ఈ భూ భారతి చట్టం: మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శమని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు.



తరువాయి 2లో



## యుద్ధం ముగింపునకు రష్యా సిద్ధంగా లేదు.. ఉక్రెయిన్ అధ్యక్షుడు

**ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే కాల్పుల విరమణకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు.**

ఈ కబురు:యుద్ధం ముగింపునకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే రష్యా అందుకు సిద్ధంగా ఉన్నట్లు కనిపించడం లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్‌ల మధ్య ప్రత్యక్ష చర్చలకు మద్దతిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరుదేశాల అధ్యక్షులతో ఫోన్‌లో మాట్లాడిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ కాల్ అనంతరం జెలెన్‌స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు

» 3లో



## పర్యాటకుల భద్రతే మా లక్ష్యం: జమ్మూకశ్మీర్

**ఖీర్ భవానీ మేళా, అమర్నాథ్ యాత్రలు సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.**

ఈ కబురు: ఖీర్ భవానీ మేళా, అమర్నాథ్ యాత్రలు సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. పహల్గాం ఘటన అనంతరం రాష్ట్రంలో పర్యాటక రంగం దెబ్బతిందని, ఈ మేరకు జమ్మూకశ్మీర్‌లో పర్యాటక రంగాన్ని యథాస్థితికి తీసుకొచ్చి సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఖీర్ భవానీ ఆలయాన్ని సందర్శించిన అనంతరం ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడారు. "రానున్న ఖీర్ భవానీ మేళా, అమర్నాథ్ యాత్రలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాల భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాం. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పర్యాటక రంగం కాస్త దెబ్బతింది. ఈ క్రమంలో తొలుత మాతా ఖీర్ భవానీ మేళా విజయవంతం కావాలనే ప్రయత్నిస్తున్నాం. కాగా.. సోనామార్గ్, పహల్గాం మార్గాల ద్వారా అమర్నాథ్ యాత్ర కొనసాగనుంది. యాత్రికులు సురక్షితంగా తిరిగి వెళ్లాలని కోరుకుంటున్నాం" అని సీఎం ఒమర్ తెలిపారు.

తరువాయి 2లో

## అధికారులూ.. దుబారా వద్దు.. మద్యం, సిగరెట్ కట్: చైనా



తరువాయి 2లో

మొదటి పేజీ తరువాయి



## కిమ్స్ ఉషాలక్ష్మి బ్రెస్ట్ సెంటర్‌ను సందర్శించిన మిస్ వరల్డ్ పోటీదారులు

. మిస్ వరల్డ్ 2025 బృందానికి మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్మన్, సీఈఓ మిస్ జూలియా మోర్లీ నేతృత్వం వహించారు. గత 18 సంవత్సరాలలో ఉషా లక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్, కిమ్స్ ఉషాలక్ష్మి బ్రెస్ట్ డిసీజ్ సెంటర్ కిమ్స్ ఆస్పత్రుల ద్వారా చేసిన సేవలను కొనియాడారు. ఇక్కడకు హాజరైన పలువురు వైద్యనిపుణులను ఉద్దేశించి మిస్ జూలియా మోర్లీ మాట్లాడుతూ, "డాక్టర్ రఘు రామ్ హైదరాబాద్‌లో దక్షిణ ఆసియాలోనే మొదటిసారిగా ప్రత్యేకంగా హైదరాబాద్ నగరంలో తన సొంత ఆలోచనలతో రూపొందించిన ఈ అసాధారణ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం ద్వారా అద్భుతమైన నాయకత్వ పటిమను చాటి చూపించారు. త్వరగా గుర్తించడం ద్వారా 18 ఏళ్లు దాటిన అనేక మంది మహిళల ప్రాణాలను కాపాడేందుకు గణనీయమైన కృషిని ఆయన చేశారు. భారతదేశం, బ్రిటన్‌ల మధ్య సజీవ వంతెనగా అనేక మార్గాల్లో ఆయన నిలిచారు. భారతదేశంలో రొమ్ము క్యాన్సర్ చికిత్సకు అపారమైన సేవలు అందిస్తున్నారు" అని తెలిపారు. నందిని గుప్తా (మిస్ ఇండియా 2025), హన్నా జాన్స్ (మిస్ నార్తరన్ ఐర్లండ్ 2025) ఇస్సీ ప్రిన్సెస్ (మిస్ కామెరూన్ మధ్య ఆఫ్రికా), రొమ్ము క్యాన్సర ప్రచారకర్త డాక్టర్ నియోమి మైల్స్ (మిస్ గౌడెలోప్ 2025 ఫ్రాన్స్), డాక్టర్ ఇదిల్ బిల్గెన్ (యూఎస్‌ఏ) తదితరులంతా డాక్టర్ రఘురామ్ సేవలను ప్రశంసించారు. తన తల్లి డాక్టర్ ఉషా లక్ష్మి రొమ్ము క్యాన్సర్ ప్రయాణంతో స్ఫూర్తి పొందిన ఆయన.. ఇలా దేశంలో చాలామందికి అసవరమైన రొమ్ము క్యానన్సర్ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. తమ తమ దేశాల్లో రొమ్ము క్యాన్సర్ అవగాహనకు చేస్తున్న కార్యక్రమాల గురించి చెప్పారు. డాక్టర్ రఘురామ్ అద్భుతంగా ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ నుంచి తాము చాలా తెలుసుకున్నామని, ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ అమలు చేసిన ప్రయత్నాలను తమ స్వదేశంలో అమలు చేయడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. ఈ సదర్భంగా కిమ్స్ ఉషాలక్ష్మి సెంటర్ బ్రెస్ట్ డిసీజెస్ వ్యవస్థాపక డైరెక్టర్, ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రఘురామ్ మాట్లాడుతూ, "కిమ్స్ ఉషాలక్ష్మి సెంటర్ బ్రెస్ట్ డిసీజెస్ కేంద్రంలో నాణ్యమైన సమయం గడిపేందుకు ముందుకొచ్చిన మిస్ ఇండియా పోటీదారుఉల, మిస్ జూలియా మార్లీలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే నా పవర్ పాయింట్ ప్రజంటేషన్ గురించి గుండెలకు హత్తుకునేలా చెప్పారు. గత 18 ఏళ్లుగా నేను చేస్తున్న కృషి అందులో ఉంది. మా అమ్మ బ్రెస్ట్ క్యాన్సర్ ప్రయాణమే నాకు స్ఫూర్తినిచ్చింది. నా సహోద్యోగులు, స్నేహితులు, ప్రభుత్వం అంతా నాకు ఇంతకాలం కావాల్సిన మద్దతు, మార్గదర్శకత్వం అందిస్తున్నందుకు కృతజ్ఞతలు. రొమ్ము క్యాన్సర్‌ను త్వరగా గుర్తిస్తే చాలా జీవితాలను కాపాడవచ్చు. నా మాతృభూమిలో రొమ్ము క్యాన్సర్ చికిత్సలను మెరుగుపచాలన్న నా లక్ష్యానికి జీవితాన్ని అంకితం చేస్తున్నాను" అని తెలిపారు. ప్రముఖ శాస్త్రీయ నృత్యకారిణి, క్యాన్సర్ విజేత డాక్టర్ ఆనంద్ శంకర్ జయంత్ మాట్లాడుతూ, "డాక్టర్ రఘురామ్ వద్ద చికిత్స పొందడం నా అదృష్టం. నాకు అందిన అసాధారణ నాణ్యత గల చికిత్స, సానుభూతితో కూడిన సంరక్షణ, చికిత్స కొనసాగినన్నాళ్లు ఆయన నాకు చేసిన కౌన్సెలింగ్ వల్లనే నేను క్యాన్సర్ విజేతగా నిలిచాను. నా ఈ పయనంలో డాక్టర్ రఘురామ్ నాకు స్ఫూర్తినిచ్చి, సానుకూలంగా ఉండేలా చేయడం నాకెంతో సంతృప్తినిచ్చింది. క్యాన్సర్ రోగుల్లో ఒక ఆశను పాదుకొల్పి, త్వరగా గుర్తించాల్సిన అవసరం గురించి అవగాహన నెలకొల్పి, దాదాపు రెండు దశాబ్దాలుగా కృషిచేస్తున్న డాక్టర్ రఘురామ్ సేవలను ప్రశంసిస్తున్నాను" అని చెప్పారు.

# విచారణకు రండి

మొదటి పేజీ తరువాయి

## కేసీఆర్‌కు ,హరీశ్‌రావు, ఈటలకు నోటీసులు జారీ చేసిన కాళేశ్వరం కమిషన్



**ఇప్పటికే పలువురి విచారణ పూర్తి**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని అనుమానిస్తున్న ప్రభుత్వం, సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించేందుకు గత ఏడాది మార్చిలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. బరాజ్‌ల నాణ్యతపై కూడా విచారించాలని సూచించింది. దీనిపై దాదాపుగా విచారణ పూర్తి చేసిన కమిషన్, రెండుమూడు రోజుల్లో నివేదిక ఇచ్చేందుకు సిద్ధమవుతోందని భావిస్తున్న తరుణంలో.. కమిషన్ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ నేపథ్యంలో సహజ న్యాయ సూత్రాల మేరకు ఈ ముగ్గురి వాదనలు సైతం వినాలని జస్టిస్ ఘోష్ నిర్ణయించినట్లు సమాచారం. కాళేశ్వరం నిర్మాణం సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు, అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌లను ప్రశ్నించి మరింత సమాచారం జోడిస్తే సమగ్ర నివేదిక ఇచ్చినట్లు అవుతుందని భావించిన కమిషన్ వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 సెక్షన్ 311ను అనుసరించి నోటీసులు జారీ చేసినట్లు చెబుతున్నారు. పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ఇదివరకే పలువురు ఇంజనీర్లు, నిర్మాణదారులు, అప్పట్లో నీటిపారుదల శాఖ, ఆర్థిక శాఖల ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పనిచేసిన ఐఏఎస్ అధికారులను విచారించిన సంగతి విదితమే.

**2019లో బరాజ్‌ల నిర్మాణం పూర్తి**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడు బరాజ్‌ల నిర్మాణ పనులు 2016లో ప్రారంభించగా 2019 మేలో పూర్తయ్యాయి. అయితే 2023 సెపెటెంబర్‌లో మేడిగడ్డ బరాజ్‌లోని ఒక బ్లాక్ పిల్లర్లు కుంగిపోయాయి. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చింది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో మొదటి దఫాలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రిగా, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. రెండో దఫాలో కేసీఆర్ సీఎంగా, నీటిపారుదల శాఖ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించగా.. హరీశ్‌రావు ఆర్థిక మంత్రిగా కొనసాగారు. ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణం తదితర అంశాల్లో వీరి నిర్ణయాలు కీలకంగా ఉన్నాయనే ఉద్దేశంతో, వారిని విచారించి వాదనలు రికార్డు చేయాలని కమిషన్ భావిస్తున్నట్టు సమాచారం. నోటీసుల ప్రకారం వారంతా వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాల్సి ఉండగా, ఒకవేళ వారు కోరితే వర్చువల్‌గా కూడా విచారణ కొనసాగించే అవకాశాలు ఉన్నట్టు కమిషన్ వర్గాల ద్వారా తెలుస్తోంది.

**కేసీఆర్‌తో హరీశ్‌రావు భేటీ**

పీసీ ఘోష్ కమిషన్ నోటీసుల నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావు ఎర్రవల్లి ఫాంహౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. నోటీసులు, తదుపరి పరిణామాలు, ఇతర అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశం దాదాపు 20 నిమిషాల పాటు కొనసాగగా.. కేసీఆర్, హరీశ్‌రావు విచారణకు హాజరవుతారా? లేదా సమయం కోరతారా అన్న అంశంలో స్పష్టత రాలేదు.



మొదటి పేజీ తరువాయి

## పాక్‌పై చిన్నపాటి యుద్ధమన్న ఖర్గే.. మండిపడిన భాజపా



ఈ కబురు: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం పహల్గాంలో భద్రత కల్పించకపోవడం వల్లే అక్కడ దారుణ ఘటన చోటుచేసుకుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ ఉగ్రదాడికి సంబంధించి ఇంటెలిజెన్స్ నివేదిక అందిన తర్వాతే కశ్మీర్ పర్యటనను ప్రధాని రద్దు చేసుకున్నారని మరోసారి పేర్కొన్నారు. వివిధ దేశాలకు పార్లమెంటు సభ్యుల బృందాన్ని పంపిస్తుండటంపై మాట్లాడిన ఆయన.. దీనికి సంబంధించి తమ పార్టీని ప్రభుత్వం సంప్రదించలేదని విమర్శించారు.

**చిన్నపాటి యుద్ధం..!**

"పహల్గాంలో కేంద్ర ప్రభుత్వం భద్రత కల్పించకపోవడం వల్లే 26 మంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడికి వెళ్లిన పర్యాటకులకు పోలీసులు, సరిహద్దు దళం లేదా సైన్యం సెక్యూరిటీ కల్పించలేదు. అంతమంది చనిపోయినా.. భద్రతా వైఫల్యంపై ప్రధాని మోదీ ఒక్క మాట కూడా మాట్లాడలేదు" అని ఖర్గే పేర్కొన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తైన సందర్భంగా విజయనగర జిల్లాలోని హోసాపేటలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ఆయన.. పాక్‌పై చిన్నపాటి యుద్ధాలు చేస్తున్నామని వ్యాఖ్యానించారు. పాక్ మనల్ని తక్కువ అంచనా వేస్తోందని, చైనా మద్దతుతో మనపై దాడులకు ప్రయత్నిస్తోందన్నారు.

"ఇలాంటి దాడులను దేశం ఎన్నటికీ సహించదు. ఈ విషయంలో మనమంతా ఐక్యంగా ఉన్నాం. అందుకే దేశ వ్యతిరేక శక్తులపై పోరాటానికి ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాం. దేశమే ముఖ్యం. ఆ తర్వాతే మతం, కులం, మిగతావి.." అని ఖర్గే అన్నారు. అయితే, ప్రధాని పర్యటన వేళ నిఘా వర్గాలు సమాచారం అందిందని, సామాన్య పౌరులు, పేదలను మాత్రం రక్షించుకోలేకపోయామన్నారు. విదేశాలకు ఎంపీ బృందాలను పంపించే అంశంపై ప్రభుత్వం తమతో సంప్రదించలేదని, ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. అయినప్పటికీ దేశ ప్రయోజనం దృష్ట్యా తాము ఏమీ మాట్లాడలేదన్నారు. మన దేశం తరఫున మాట్లాడేందుకు కాంగ్రెస్ ఎంపీలను పంపిస్తున్నామని చెప్పారు.

**ఖర్గే వ్యాఖ్యలపై భాజపా మండిపాటు..**

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేసిన వ్యాఖ్యలను భాజపా ఎంపీ సంబిత్ పాత్ర తిప్పికొట్టారు. ఆపరేషన్ సిందూర్ చిన్నపాటి యుద్ధమంటూ పేర్కొనడంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారత సైన్యం పాకిస్థాన్‌లోకి ప్రవేశించి అక్కడి స్థావరాలను ధ్వంసం చేయడమే కాకుండా 100 మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిన విషయాన్ని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు అర్థం చేసుకోలేకపోతున్నారని విమర్శించారు.

మొదటి పేజీ తరువాయి

## జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే: మంత్రి పొంగులేటి



రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3 వేల 5 వందల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి తెలిపారు.

**దేశానికే రోల్ మోడల్ ఈ భూ భారతి చట్టం: మంత్రి శ్రీధర్ బాబు**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శమని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ బాగాలేకున్న సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపడం లేదన్నారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల హామిలో భాగంగా ధరణి స్థానంలో భూభారతీ రెవిన్యూ చట్టం తీసుకొచ్చామని.. రాష్ట్రం నిధుల లేమితో సతమత మవుతున్న ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రేవంత్ కాళ్లు మొక్కిన ఐఏఎస్ అధికారి శరత్.. తెలంగాణ సర్కార్ సీరియస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా ఐఏఎస్ అధికారి శరత్ అత్యుత్సాహం ప్రదర్శించారు. అధికారిక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ముఖ్యమంత్రి కాళ్లు మొక్కారు. ఈ ఘటనపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు సీరియస్ అయ్యారు. ప్రజా సమావేశాల్లో అనుచిత ప్రవర్తన మానుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సర్వీస్ అధికారులకు కీలక సూచనలు చేశారు. అధికారుల ప్రవర్తనతో ప్రజల్లో నమ్మకం తగ్గుతుందని పేర్కొన్నారు. 1968 ఐఏఎస్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. నిన్న చేసిన అనుచిత ప్రవర్తనపై కూడా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.



మొదటి పేజీ తరువాయి

## పెంచిన హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీల సవరణ



ఈ కబురు: హైదరాబాద్ మెట్రో యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల పెంచిన చార్జీలను రూ.10 శాతం తగ్గించింది. మూడు మెట్రో కారిడార్లలోని అన్ని చార్జీల జోన్ లలో కొత్తగా సవరించిన చార్జీలపై ఈ తగ్గింపు ప్రకటించింది. తగ్గించిన చార్జీలు మే 24 నుంచి అమలులోకి వస్తాయని ప్రకటించింది. ఎఫ్ఎఫ్ సీ సిఫార్సుల ఆధారంగా చార్జీల సవరణ జరిగిందని పేర్కొంది. ఈ పరిణామంపై ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డి మాట్లాడుతూ ఎల్ అండ్ టీ మెట్రో రైలు బాధ్యతాయుతమైన పట్టణ రవాణా ఆపరేటర్ గా హైదరాబాద్ ప్రజలకు సమర్థవంతమైన సరసరమైన ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు కట్టుబడి ఉందని చెప్పారు. మెట్రో కార్యకలాపాలు స్థిరంగా కొనసాగేందుకు చార్జీల సవరణ అనివార్యం అయిందని అయినప్పటికీ ప్రయాణికులపై పడుతున్న ఆర్థిక ప్రభావాన్ని మేము అర్థం చేసుకుని చార్జీల తగ్గింపు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాగా ఇటీవలే మెట్రో యాజమాన్యం చార్జీలను పెంచింది. కనీస చార్జీ రూ.10 నుంచి రూ. 12 కు గరిష్ట చార్జీ రూ. 60 నుంచి 75 కు పెంచింది. చార్జీల పెంపుపై ప్రయాణికులు, ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా పెంచిన చార్జీలను సవరిస్తూ నిర్ణయం తీసుకుంది.

మొదటి పేజీ తరువాయి

## పర్యాటకుల భద్రతే మా లక్ష్యం జమ్మూకశ్మీర్ సీఎం

ఖీర్ భవానీ ఆలయాన్ని సందర్శించిన అనంతరం ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడారు. "రానున్న ఖీర్ భవానీ మేళా, అమర్నాథ్ యాత్రలకు ప్రభుత్వం తరపున అన్ని విధాల భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాం. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పర్యాటక రంగం కాస్త దెబ్బతింది. ఈ క్రమంలో తొలుత మాతా ఖీర్ భవానీ మేళా విజయవంతం కావాలనే ప్రయత్నిస్తున్నాం. కాగా.. సోనామార్గ్, పహల్గాం మార్గాల ద్వారా అమర్నాథ్ యాత్ర కొనసాగనుంది. యాత్రికులు సురక్షితంగా తిరిగి వెళ్లాలని కోరుకుంటున్నాం" అని సీఎం ఒమర్ తెలిపారు.

రాష్ట్రంలో పర్యాటక రంగం యాథాస్థితికి వచ్చేందుకు ప్రభుత్వం ఎదురుచూస్తోందని ముఖ్యమంత్రి ఒమర్ అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని.. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాక పర్యాటక రంగాన్ని పునరుద్ధరించడానికి అధికారులు, ఇతర భాగస్వాములతో చర్చిస్తామని ఆయన తెలిపారు. పహల్గాం ఘటన అనంతరం జమ్మూకశ్మీర్‌లో టూరిజాన్ని పునరుద్ధరించాలని వివిధ ప్రాంతాల పర్యాటకులు కూడా కోరుకోవడం శుభపరిణామమని ఒమర్ అబ్దుల్లా ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటికే కొన్ని బృందాల పర్యాటకులు వస్తున్నారు.. కావున యాత్రకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఇక్కడ శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో వాయిదా పడిన పలు అభివృద్ధి పనులకు సీఎం ఒమర్ అబ్దుల్లా శంకుస్థాపనలు చేశారు. తాగునీటి సరఫరా పథకం, ఓ వృద్ధాశ్రమాన్ని ప్రారంభించారు. "ప్రజల అవసరాల కోసం మంచి నీటి సరఫరా పథకాన్ని ప్రారంభించాం. దీంతో సుమారు 4వేల మందికి తాగునీరు అందనుంది. పౌరులకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించి జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో మా ప్రభుత్వం నిబద్ధతో పని చేస్తోంది" అని సీఎం పేర్కొన్నారు.




మొదటి పేజీ తరువాయి

## సీఎం రేవంత్ రెడ్డితో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ.. సమావేశంలో పాల్గొన్న పాస్‌పోర్టు అధికారిని



చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ వలెరీ ఖుజ్కవ్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రష్యా కాన్సుల్ జనరల్‌కు శాలువ కప్పి సత్కరించారు. అనంతరం కీలక అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. వికారాబాద్ జిల్లా రంగాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స, తక్షణ సహాయక చర్యలను అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ఇవాళ ఒక ప్రకటనలో సానుభూతి తెలియజేశారు. కాగా, వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం రంగాపూర్ సమీపంలో ఇవాళ (మంగళవారం) తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో నలుగురు మృతి చెందగా.. 20 మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులు పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# బైడెన్‌కు క్యాన్సర్ సోకితే ఎందుకు గ‌హ‌స్యంగా ఉంచారు?: ట్రంప్



**అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు క్యాన్సర్ నిర్ధరణ ఆలస్యం కావడాన్ని ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశ్నించారు.**

ఈ కబురు:అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కు క్యాన్సర్ నిర్ధరణ అయిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బైడెన్‌కు క్యాన్సర్ సోకిందనే విషయాన్ని ఆలస్యంగా బయటపెట్టడాన్ని ఆయన ప్రశ్నించారు. విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

బైడెన్‌కు ప్రోస్టేట్ క్యాన్సర్ నిర్ధరణ అయినట్లు ఆయన కార్యాలయం ఆదివారం ప్రకటించింది. ఈ క్యాన్సర్‌ను గ్లీసన్ స్కోరింగ్ సిస్టమ్‌ను ఉపయోగించి అంచనా వేస్తారు. ఇందులో బైడెన్ స్కోరు 9 ఉన్నట్లు కార్యాలయం తెలిపింది. దీనిపైనే తాజాగా ట్రంప్ మాట్లాడుతూ.. 'క్యాన్సర్ సోకిందన్న విషయం చాలా రోజుల తర్వాత తెలియడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. స్కోరు 9కు చేరుకోవడానికి చాలా సమయం పడుతోంది. బైడెన్ మానసికంగా ఆరోగ్యంగానే ఉన్నారని గతంలో అదే వైద్యుడు చెప్పారు. ఇది రాజకీయమైన అంశం కాదు. ఇది మన దేశానికి ప్రమాదం. క్యాన్సర్ విషయం ఇప్పటివరకు ఎందుకు బయటకు చెప్పలేదు. ప్రజలకు దీని గురించి వాస్తవాలు తెలియాలి. కొందరు వాస్తవాలు చెప్పడం లేదు. ఇది మరో పెద్ద సమస్య' అని ట్రంప్ పేర్కొన్నారు. జిల్ బైడెన్ నకిలీ వైద్యురాలుజో బైడెన్ క్యాన్సర్ నిర్ధరణ ఆలస్యం కావడంపై డొనాల్డ్ ట్రంప్ జూనియర్ స్పందించారు. ఈసందర్భంగా బైడెన్ సతీమణి జిల్ బైడెన్ ఒక నకిలీ వైద్యురాలంటూ విమర్శలు చేశారు. జిల్ డాక్టర్ అయినప్పటికీ తన భర్తలో క్యాన్సర్ లక్షణాలు గమనించకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

## రాజకీయ ప్రచారాలకు తక్కువ ఖర్చు చేస్తా - ఎలాన్ మస్క్



**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఎలాన్ మస్క్ ఆర్థికంగా కీలక మద్దతుదారుగా ఉన్న విషయం తెలిసిందే.**

ఈ కబురు:భవిష్యత్తులో రాజకీయ ప్రచారాలకు ఇక తక్కువగా ఖర్చు పెడతానని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పేర్కొన్నారు. ఖతార్‌లో జరిగిన ఓ ఆర్థిక సదస్సులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన ఆయన.. వీటికోసం ఇప్పటికే చాలా ఖర్చుపెట్టినట్లు చెప్పారు. వచ్చే ఏడాది మిడ్‌టర్మ్ ఎన్నికలు జరగనున్న వేళ మస్క్ ప్రకటన రిపబ్లికన్ పార్టీ నేతలకు ఎదురుదెబ్బగానే భావిస్తున్నారు.

అమెరికా అధ్యక్షుడు, రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్‌నకు ఎలాన్ మస్క్ ఆర్థికంగా కీలక మద్దతుదారుగా ఉన్న విషయం తెలిసిందే. అమెరికా పీఏసీకి ప్రధాన ఆర్థిక వనరుగా ఉన్న ఆయన.. గతేడాది అధ్యక్ష ఎన్నికల ప్రచారం కోసం దాదాపు 250 మిలియన్ డాలర్లు ఖర్చు పెట్టారు. రానున్న ఎన్నికల్లోనూ భారీ ఖర్చు చేస్తారని ట్రంప్ మద్దతుదారులు భావిస్తున్న సమయంలో ప్రపంచ కుబేరుడి మనసులో మాటను బయటపెట్టారు.అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత ఏర్పాటైన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ కి ఎలాన్ మస్క్ సారథిగా వ్యవహరించారు. ప్రభుత్వ శాఖల్లో సంస్కరణలే లక్ష్యంగా ఆయన చేపట్టిన చర్యలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రాజకీయాలపై మస్క్‌కు ఆసక్తి తగ్గుతుందనే వాదన కూడా మొదలైంది.w

# యుద్ధం ముగింపునకు రష్యా సిద్ధంగా లేదు.. ఉక్రెయిన్ అధ్యక్షుడు

**ఈ కబురు:యుద్ధం ముగింపునకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే రష్యా అందుకు సిద్ధంగా ఉన్నట్లు కనిపించడం లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య ప్రత్యక్ష చర్చలకు మద్దతిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరుదేశాల అధ్యక్షులతో ఫోన్‌లో మాట్లాడిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ కాల్ అనంతరం జెలెన్‌స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు.**

'రష్యాకు ఉన్న నియమాలు ఏంటనేవి నాకు తెలియదు. ఈ యుద్ధంలో మేము చాలా కోల్పోయాం. దీన్ని ముగించడం మాకు చాలా ముఖ్యం. అందుకు మేము సిద్ధం. కానీ, రష్యా అందుకు సుముఖంగా ఉన్నట్లు నాకు అనిపించడం లేదు. మేము వారిని నమ్మం. ముందుగా కాల్పుల విరమణకు వారు అంగీకరించాలి. ఆ తర్వాత యుద్ధాన్ని పూర్తిగా ఆపేయాలి. ఇదే మేం కోరుతున్నాం. ఎలాంటి షరతులు లేకుండా ఈ కాల్పుల విరమణను ప్రతిపాదించినందుకు ట్రంప్‌నకు కృతజ్ఞతలు' అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. రష్యా ఈ హత్యలు ఆపేందుకు సిద్ధంగా లేకుంటే.. దానిపై ఆంక్షలు విధించాలని ఈ సందర్భంగా జెలెన్‌స్కీ డిమాండ్ చేశారు. మాస్కోపై ఒత్తిడి తీసుకొచ్చి కీవ్‌లో శాంతి నెలకొల్పాలన్నారు.

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ట్రంప్ దాదాపు 2 గంటల పైనే ఫోన్‌లో మాట్లాడుకున్నారు. దీని అనంతరం ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపునకు సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్‌తో కలిసి శాంతి స్థాపనకు అంగీకరించిన ఆయన.. అందుకు పలు నియమాలు ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య చర్చలు సరైన దిశలోనే సాగుతున్నట్లు పుతిన్ తెలిపారు. శాంతిస్థాపన అనేది సంఘర్షణలకు మూల కారణాలను పరిష్కరించడంపై ఆధారపడి ఉంటుందన్న ఆయన.. అందుకు ఉత్తమమైన మార్గాలను వెతకడం ప్రస్తుతం ముఖ్యమన్నారు. ఇక, ఈ ఫోన్ కాల్ అనంతరం ట్రంప్ మాట్లాడుతూ. ఇరుదేశాలు తక్షణమే కాల్పుల విరమణ చర్చలు ప్రారంభిస్తాయని



## అధికారులూ.. దుబారా వద్దు.. మద్యం, సిగరెట్ కట్: చైనా



**ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తగ్గించేందుకు అధికారులు తమ దుబారా ఖర్చులను తగ్గించుకోవాలని చైనా ప్రభుత్వం తమ అధికారులను ఆదేశించింది.**

ఈ కబురు:మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు చైనా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులోభాగంగా ప్రభుత్వంలోని అధికారులు ఖర్చులు తగ్గించుకోవాలని చైనా ప్రభుత్వం ఆదేశించింది. ప్రయాణాలు, మద్యం, సిగరెట్ ఖర్చులు తగ్గించుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని పేర్కొంది. ఈమేరకు అక్కడి అధికారిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అధ్యక్షుడు జిన్‌పింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా అక్కడి ప్రభుత్వ అధికారులతో పాటు, అధికార పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం ప్రయాణాలు, మద్యం, సిగరెట్, ఆహారం, కార్యాలయాల అద్దెలు వంటివి తగ్గించుకునేలా ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ వనరులను ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరింది. దుబారాను తగ్గించాలని పేర్కొంది. ఈ దుబారా ఖర్చులు చేయడాన్ని సిగ్గుచేటు చర్యగా ప్రభుత్వం అభివర్ణించింది.

ఇటీవల కాలంలో స్థిరాస్తి విక్రయాలకు సంబంధించిన ఆదాయం విషయంలో చైనా నష్టాలను చూస్తోంది. అంతేకాక స్థానిక ప్రభుత్వాలపై అప్పుల భారం కూడా పెరిగిపోయింది. ఈ క్రమంలో అధికారులు చేసే ఖర్చులతో ఒత్తిడి పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. స్థానిక ప్రభుత్వాల ఆర్థికవృద్ధిని మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. అందులోభాగంగా అక్కడి అధికారులను ఖర్చులు తగ్గించుకోవాలని ఆదేశించింది.

## 48 గంటల్లో 14 వేల మంది చిన్నారులకు మృత్యు గండం: ఐరాస హెచ్చరిక



గాజాకు మరింత మానవతా సాయం అందకుంటే 48 గంటల్లో 14 వేల మంది చిన్నారులు మృతి చెందే అవకాశం ఉందని ఐరాస హెచ్చరించింది.

ఈ కబురు:ఇజ్రాయెల్ భీకర దాడులతో గాజాలో పరిస్థితులు పూర్తిగా మారాయి. అక్కడి ప్రజల జీవనం ప్రశ్నార్థంగా మారింది. ఇప్పటికే గాజాను అన్ని వైపులా నిర్బంధించిన ఇజ్రాయెల్ పరిమిత స్థాయిలో మాత్రమే మానవతా సాయానికి అనుమతిస్తోంది. దీంతో ఆ ప్రాంతంలో ఆకలి కేకలు మిన్నంటుతున్నాయి. ఈ పరిస్థితిపై స్పందించిన ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మానవతా సాయం ఇలాగే కొనసాగితే మరో 48 గంటల్లో 14 వేల మంది చిన్నారులు మరణించే అవకాశం ఉందంటూ హెచ్చరించింది.

11 వారాల క్రితం పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయెల్ నిర్బంధించింది. అమెరికా, కెనడా, ఫ్రాన్స్, యూకే ఒత్తిడి చేయడంతో పరిమిత స్థాయిలో గాజాలోకి మానవతా సాయాన్ని ఇజ్రాయెల్ అనుమతిస్తోంది. ''చిన్నారులతో సహా గాజా వాసులకు ఇటీవల ఐదు ట్రక్కుల మానవతా సాయం మాత్రమే అందింది. అక్కడి పరిస్థితి చాలా క్లిష్టంగా ఉంది. వారికి మరింత సాయం అవసరం. లేదంటే మరో 48 గంటల్లో 14 వేల మంది చిన్నారులు మృత్యువాత పడే అవకాశం లేకపోలేదు. అక్కడున్న చిన్నారులు, తల్లులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు'' అని ఐరాస ప్రతినిధి టామ్ ఫ్లేచర్ హెచ్చరించారు. మానవతా సాయం విషయంలో ఇజ్రాయెల్ తీరును బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు తీవ్రంగా ఖండించాయి. గాజాకు మానవతా సాయంపై తమ ఆంక్షలను వెనక్కి తీసుకోకపోతే తామంతా ఉమ్మడి చర్యలు తీసుకుంటామని హెచ్చరించాయి. తాజాగా ఇజ్రాయెల్ తీరుపై ఐరాస స్పందించింది. పోషకాహారంతో కూడిన 100 ట్రక్కుల మానవతా సాయాన్ని గాజాలోకి అనుమతించాలని.. చిన్నారుల ప్రాణాలు రక్షించేందుకు ప్రయత్నించాలని కోరింది.

## జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు



**క్యాబినెట్ సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. పాల్గొన్న ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, అనిత, రామానాయుడు, లోకేశ్ తదితరులు**

అమరావతి: ప్రజలకు నిత్యావసరాల పంపిణీపై రాష్ట్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ ఒకటోతేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా సరకులు పంపిణీ చేయాలని తీర్మానించింది. 65 ఏళ్లు పైబడిన వారికి, దివ్యాంగులకు ఇంటివద్దనే అందించాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా వైకాపా ప్రభుత్వంలో తీసుకొచ్చిన ఎండీయూ వ్యవస్థను రద్దుచేయాలనే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 9,260 ఎండీయూ వాహనాలను ఆపరేటర్లకే (ఇప్పటికే 10% వాటా చెల్లించినవారికి) ఉచితంగా అందించాలని నిర్ణయించారు. దీనివల్ల ప్రభుత్వంపై రూ.188 కోట్ల భారం పడనుంది. దీపం2 పథకం కింద మూడో దశ□ నుంచి సిలిండర్లను బుక్ చేసుకోడానికి ముందే రాయితీ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయాలని నిర్ణయించింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశ వివరాలను మంత్రులు పార్థసారథి, నాదెండ్ల మనోహర్ విలేకరులకు వివరించారు. 'రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాల పంపిణీ సక్రమంగా జరిగేలా పర్యవేక్షించేందుకు యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తాం. తదుపరి దశలో ప్రతి రేషన్ దుకాణంలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేస్తాం. డీలర్లు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా వీటిని కిరాణా దుకాణాలుగా మారుస్తాం. కేంద్రం అందించే భారత్ ఉత్పత్తులు, ఇతర వాటిని వినియోగదారులకు తక్కువ ధరకు అందిస్తాం. ఈ మేరకు కేంద్రం అనుమతిచ్చింది' అని తెలిపారు. తెదేపా ప్రభుత్వంలో 29వేల రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు నిత్యావసరాలను ప్రజలకు అందించాం. దీన్ని వైకాపా ప్రభుత్వం రద్దుచేసి వినియోగదారులను ఇబ్బందులకు గురిచేసింది. 9,260 ఎండీయూల ఏర్పాటుకు రూ. 18వేల కోట్లు దుర్వినియోగం చేశారు. ఇంటింటికీ రేషన్ ఇస్తామని చెప్పి వీధి చివరలో ఇచ్చేవారు. ఎండీయూల కారణంగా ప్రతి నెలా 30% మందికి రేషన్ అందలేదు. బియ్యం అక్రమ రవాణాలోనూ ఎండీయూలే ప్రధానపాత్ర పోషించాయి. గ్రీన్‌ఛానల్ ఏర్పాటుచేసి మరీ అక్రమ రవాణా చేయడంపై 288 కేసులు నమోదుచేశాం. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్టు ద్వారా రాజధాని అమరావతిలో న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ విశ్వవిద్యాలయంలో రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు 20% సీట్ల కేటాయింపు ఉండనుంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి కోసం జీవీఐఏఎల్ సంస్థకు 500 ఎకరాల భూమిని పునరుద్ధరించాలని చేసిన అభ్యర్థనకు మంత్రుల బృందం అంగీకారం తెలుపుతూ చేసిన సిఫార్సులకు ఆమోదం తెలిపింది. ఈ భూమి కేటాయింపును వైకాపా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రద్దుచేసింది. విమానాశ్రయం అభివృద్ధిలో భాగంగా నివాసప్రాంతం, నిర్వహణ, మరమ్మతుల కంపెనీల రాక కోసం తాజాగా 500 ఎకరాలను తిరిగి కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీల మినహాయింపు(22ఏ) నిషేధిత జాబితాలోని ప్రభుత్వ/కేటాయించిన/ఎండోమెంట్స్/వక్ఫ్ భూముల చట్టవిరుద్ధ బదిలీని రద్దుచేసే ప్రక్రియలో భాగంగా రద్దు డీడ్లపై చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీలకు మినహాయింపునిస్తూ చేసిన ప్రతిపాదనకు ఆమోదం తోట చంద్రయ్యను వైకాపా నాయకులు దారుణంగా హత్యచేశారు. ఆయన కుమారుడు వీరాంజనేయులుకు శాశ్వత ఉద్యోగం కల్పించేందుకు వీలుగా సంబంధిత నియమాలు/చట్ట నిబంధనలను సవరించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.

శ్రీసిటీలో డైకిన్ రూ.2,475 కోట్ల పెట్టుబడి

డైకిన్ సంస్థ పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ కంపెనీ శ్రీసిటీలో ఎయిర్ కండిషనింగ్ తయారీ సౌకర్యాన్ని విస్తరించడానికి రూ.2,475 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ విస్తరణ వలన 5,150 మందికి ఉపాధి లభించనుంది. సెన్సొరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 622 నైపుణ్య ఉద్యోగాలను కల్పించనుంది. క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ఏర్పాటుపై రాష్ట్రప్రభుత్వం.. ఐబీఎం, టీసీఎస్, ఎల్అండ్‌టీ సంస్థలతో కుదుర్చుకున్న మూడు అవగాహన ఒప్పందాలను ధ్రువీకరించేందుకు చేసిన ప్రతిపాదనకు ఆమోదం

# హ్యుందాయ్ ఐ20లో కొత్త వేరియంట్లు



**హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్) తన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ ఐ20లో సరికొత్త 'మ్యాగ్నా ఎగ్జిక్యూటివ్' వేరియంట్‌ను తీసుకొచ్చింది.**

**ప్రారంభ ధర రూ.7,50,900**



గురుగ్రామ్: హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్) తన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ ఐ20లో సరికొత్త 'మ్యాగ్నా ఎగ్జిక్యూటివ్' వేరియంట్‌ను తీసుకొచ్చింది. దీని ప్రారంభ ధర రూ.7,50,990 (ఎక్స్-షోరూమ్). ఇందులో 6 ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్(ఈఎస్‌సీ), వీఎస్ఎం(వెహికల్ స్టెబిలిటీ మేనేజ్‌మెంట్) వంటి ప్రీమియం ఫీచర్లు ఉన్నాయి. ఐవీటీ ట్రాన్స్‌మిషన్, స్మార్ట్ ఎలక్ట్రిక్ సన్ రూఫ్ సదుపాయాలను ఈ వేరియంట్‌లో అందిస్తోంది. హ్యుందాయ్ ఐ20 ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ శ్రేణిలో స్పోర్ట్స్ (ఓ) వేరియంట్‌లో స్మార్ట్ కీ విత్ పుష్ బటన్ స్టార్ట్, స్మార్ట్ ఎలక్ట్రిక్ సన్‌రూఫ్, బాస్ ప్రీమియం 7 స్పీకర్ సిస్టమ్ తదితర ప్రీమియం సదుపాయాలు అందిస్తోంది.

## భారీ నష్టాల్లో సూచీలు: సెన్సెక్స్ 873 పాయింట్లు డౌన్.. 24,700 దిగువకు నిఫ్టీ



**స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్ 873 పాయింట్లు, నిఫ్టీ 261 పాయింట్లు చొప్పున నష్టపోయాయి.**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ సంస్థాగత మదుపర్ల విక్రయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ దీనికి తోడైంది. ఆరంభంలో లాభాల్లో కదలాడిన సూచీలు.. తర్వాత భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 24,700 దిగువకు చేరింది. నిఫ్టీ ఆటో సూచీ 2 శాతానికి పైగా నష్టపోగా.. నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ షేర్లు 1 శాతానికి పైగా నష్టపోయాయి. మిడ్‌క్యాప్ 100 సూచీ 1.62 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.94 శాతం చొప్పున క్షీణించాయి. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.50 లక్షలు క్షీణించి రూ.440.23 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 82,116.17 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,059.42) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 81,153.70 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 872.98 పాయింట్ల నష్టంతో 81,186.44 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 261.55 పాయింట్ల నష్టంతో 24,683.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.63గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఇన్ఫోసిస్, ఐటీసీ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. ఎటర్నల్, మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

కారణాలు ఇవే..

అమెరికా ప్రభుత్వ అప్పులపై ఆందోళన నేపథ్యంలో యూఎస్ క్రెడిట్ రేటింగ్‌ను మూడీస్ డౌన్‌గ్రేడ్ చేసింది. దీంతో అక్కడి 30 ఏళ్ల బాండ్ రాబడులు 2023 నవంబర్ తర్వాత గరిష్ఠ స్థాయి అయిన 5.03 శాతానికి చేరాయి. బాండ్ రాబడులు పెరగడంతో భారత్ వంటి వర్ధమాన దేశాల మార్కెట్లకు లిక్విడిటీ తగ్గొచ్చన్న భయాలతో మన మార్కెట్లు పడ్డాయి.

గత కొన్ని రోజులుగా కొనుగోళ్లవైపు మొగ్గు చూపిన విదేశీ సంస్థాగత మదుపర్లు మే 19న అమ్మకాలకు దిగారు. రూ.526 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు సైతం రూ.238 కోట్లు విలువైన షేర్లను విక్రయించారు.

భారత్‌పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో 4 శాతం మేర లాభపడ్డాయి. ఈ క్రమంలో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ వంటి లార్జ్‌క్యాప్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి.

మళ్లీ కొవిడ్ కేసులు పెరుగుతుండడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్‌లో పెద్ద సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. భారత్‌లోని దక్షిణాది రాష్ట్రాల్లో కొత్తగా కొవిడ్ కేసులు నమోదు కావడమూ మార్కెట్ నెగటివ్‌గా తీసుకుందని అనలిస్టులు భావిస్తున్నారు.

## ఫ్లిప్‌కార్ట్-యాక్సిస్ కార్డు యూజర్లకు షాక్.. లాంజ్ యాక్సెస్




**ఫ్లిప్‌కార్ట్-యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు యూజర్లకు షాక్. ఈ కార్డుపై ఇక లాంజ్ యాక్సెస్ ప్రయోజనాలు లభించవు.**

ఫ్లిప్‌కార్ట్‌యాక్సిస్ బ్యాంక్ కార్డు వినియోగదారులకు అలర్ట్. ఈ కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డుపై అందిస్తున్న లాంజ్ యాక్సెస్ సదుపాయాన్ని యాక్సిస్ బ్యాంక్ తొలగించింది. 2025 జూన్ 20 నుంచి ఈ సదుపాయాన్ని నిలిపివేస్తున్నట్లు వినియోగదారులకు సమాచారం ఇస్తోంది. అదే సమయంలో మింత్రాపై ఇస్తున్న క్యాష్‌బ్యాక్‌ను పెంచింది. గతంలో మింత్రాలో కొనుగోళ్లపై 1 శాతంగా ఉన్న క్యాష్‌బ్యాక్‌ను 7.5 శాతానికి పెంచింది. స్టేట్‌మెంట్ త్రైమాసికంలో గరిష్ఠ పరిమితిని రూ.4000గా నిర్ణయించింది.

ఈ కార్డు ఇతర ప్రయోజనాల విషయానికొస్తే.. ఫ్లిప్‌కార్ట్, క్లియర్‌ట్రిప్‌పై కొనుగోళ్లకు 5 శాతం క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. ఒక త్రైమాసికంలో వీటిపైనా గరిష్ఠంగా రూ.4 వేల క్యాష్‌బ్యాక్ ఇవ్వనుంది. వీటితో పాటు స్విగ్గీ, పీవీఆర్, కల్ట్‌ఫిట్, ఉబర్ లావాదేవీలపై 4 శాతం క్యాష్‌బ్యాక్ బ్యాక్ లభిస్తోంది. ఇతర కొనుగోళ్లపై 1 శాతం క్యాష్‌బ్యాక్ అందిస్తోంది. ఈజీడైనర్‌పై 15 శాతం వరకు (రూ.100) క్యాష్‌బ్యాక్ వస్తుంది. రూ.400పైబడి చేసే చమురు కొనుగోళ్లపై 1 శాతం ఫ్యూయల్ సర్‌ఛార్జి రద్దు వర్తిస్తుంది.


కోబ్రాండ్ క్రెడిట్ కార్డుల్లో అమెజాన్‌ఐసీఐసీఐ, ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ కార్డులు చాలా పాపులర్. ఆయా ఇకామర్స్‌లో ఎక్కువగా షాపింగ్ చేసే వాళ్లు వీటిని ఎంచుకుంటూ ఉంటారు. అమెజాన్ ఐసీఐసీఐ కార్డుకు ఎలాంటి జాయినింగ్ ఫీజు లేదు. ఫ్లిప్‌కార్ట్‌యాక్సిస్ కార్డుకు తీసుకోవాలంటే రూ.500 ప్రవేశ రుసుము చెల్లించాలి. రెండో ఏడాది నుంచి రూ.500 చొప్పున రెన్యువల్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ఏడాదిలో రూ.3.50 లక్షలు పైబడి కొనుగోళ్లు జరిపితే రెన్యువల్

## భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై వడివడిగా అడుగులు

**భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం మొదటి దశ చర్చలను వేగవంతం చేయడంపై దృష్టిసారించామని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు.**

భారత్, అమెరికాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం మొదటి దశను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరుదేశాలు చర్చలను ముమ్మరం చేశాయి. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్‌గోయల్ అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్‌తో సమావేశమయ్యారు. మొదటి దశ ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేసే దిశగా తమ మధ్య ఫలప్రదమైన చర్చలు జరిగాయని ఎక్స్ వేదికగా తెలిపారు. మంత్రుల స్థాయి సమావేశాల అనంతరం రెండు దేశాల ప్రధాన సంధానకర్తల మధ్య చర్చలు ఈనెల 22 వరకు నిర్వహించనున్నారు. ఈ ఏడాది సెప్టెంబరుఅక్టోబరు నాటికి తొలి దశ ఒప్పందాన్ని ఖరారు చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. ఈ చర్చల్లో ప్రధానంగా పరస్పర మార్కెట్ల వినియోగం.. స్థానిక నిబంధనల అమలు, టారిఫ్ మినహాయింపులకు పరిమితులపై ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఈ ఒప్పందంలో భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, రసాయనాలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రోకెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. ఈ ఒప్పందం కోసం రెండు దేశాలు నిబంధనల్ని ఖరారు చేశాయి. ఇందులో సుంకాలు, వస్తువులు, సేవలు, సుంకేతర అడ్డంకులు, కస్టమ్స్ వంటి అంశాలు ఉన్నాయి. అమెరికా.. భారత్‌పై విధించిన అదనపు 26 శాతం సుంకాలను జులై 9 వరకు తాత్కాలికంగా నిలిపివేసిన నేపథ్యంలో ఈ 90 రోజుల వ్యవధిని ఉపయోగించుకొని చర్చలను ముందుకు తీసుకెళ్లాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. ఇక 10 శాతం బేస్‌లైన్ సుంకం యథాతథంగా కొనసాగుతుంది. విస్తృతమైన వాణిజ్య లోటును తగ్గించేందుకు టారిఫ్ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ఏప్రిల్ 2న ప్రకటించిన విషయం తెలిసిందే.


# భవిష్యత్తులో బోధన మొత్తం ఏఐ ట్యూటర్లదే..! డ్యులింగో సీఈఓ




**ఏఐ ట్యూటర్ల గురించి డ్యులింగో సీఈఓ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో బోధన మొత్తం ఏఐ ట్యూటర్లదే అంటూ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి రోజూ ఏదోఒక చర్చ జరుగుతూనే ఉంటోంది. రోజురోజుకూ కొత్త అప్‌డేట్లతో ముందుకొస్తున్న ఈ సాంకేతికత వినియోగం చాలా వేగంగా పెరిగిపోయింది. ఎంతలా అంటే ఏదైనా చిన్న ప్రశ్నకు సమాధానం వెతకాలన్నా ఏఐ సాయంతో రూపొందించిన చాట్‌బాట్‌లనే వినియోగించేస్తున్నాం. ఈ నేపథ్యంలో డ్యులింగో సీఈఓ లూయిస్ వాన్ ఆన్ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. భవిష్యత్తులో బోధన అంతా ఏఐ ట్యూటర్లే చేస్తాయని ఆయన చేసిన వ్యాఖ్యలు నెట్టింట కొత్త చర్చకు దారితీశాయి. ''ప్రస్తుత విద్యా బోధనా పద్ధతిలో ఒక గదిలో ఉన్న 30 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపడం కష్టం. కానీ, విద్యార్థుల బలహీనతలు, బలాలను ఏఐ కచ్చితంగా గుర్తిస్తుంది. వారు సులువుగా గ్రహించేలా పాఠాలను బోధిస్తుంది'' అని వాన్ ఆన్ అన్నారు. ఏఐ ట్యూటర్లు ఉపాధ్యాయుల కంటే సమర్థవంతమైన విద్యను అందిస్తాయని ఆయన అంచనా వేశారు. ఏఐ వచ్చిన తర్వాత పాఠశాలల్లో ఎక్కువగా చైల్డ్ కేర్, సూపర్‌విజన్ విధులే ఉంటాయని వ్యాఖ్యానించారు. అయితే స్కూళ్లు, ఉపాధ్యాయులు పూర్తిగా అదృశ్యం కావని, చిన్నారుల సంరక్షణ కోసం వాటి అవసరం ఉందన్నారు. ఏఐ ట్యూటర్ల మార్పు అనేది వెంటనే జరిగే పరిణామం కాదని.. నెమ్మదిగా పరివర్తన చెందుతుందని లూయిస్ వాన్ ఆన్ అన్నారు. అయితే తరగతి గదుల్లో ఏఐ పాత్ర నెమ్మదిగా విస్తరిస్తుందన్నారు. ముఖ్యంగా ఆధునిక విద్యావిధానం అత్యవసరంగా ఉన్న దేశాల్లో ఈ ప్రభావం ఉండనుందని ఆయన అంచనా వేశారు. అయితే ఈ డిజిటల్ టూల్స్‌ని నెట్‌వర్క్ లేని ప్రదేశాల్లో పరిచయం చేయడం సవాలుతో కూడుకున్న అంశం. దీంతో పాటు ఏఐ టూల్స్‌పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం కూడా అవసరం. ఇలా పలు సవాళ్లతో కూడుకున్న అంశం ఉంది.

ఇదిలాఉండగా.. దక్షిణ కొరియా వంటి దేశాల్లో ఇప్పటికే డిజటల్ టూల్స్‌ని వినియోగిస్తున్నారు. ఈ ఏడాది మార్చి నుంచే ఆ దేశం 30 శాతం పాఠశాలల్లో ఏఐ ఆధారిత డిజిటల్ పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టింది. ఆ దేశం ఇటీవల నిర్వహించిన ఏపీఈసీ ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో అధికారులు ఈ సాధనాల వినియోగాన్ని ప్రదర్శించారు. **






# ముంబైలో మిరాయ్

ముంబై గుహల్లో తేజా సజ్జా సాహసాలు చేస్తున్నారు. ఎందుకంటే యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్ 'మిరాయ్' కోసం. తేజా సజ్జా, రితికా నాయక్ జంటగా, మంచు మనోజ్ విలన్‌గా నటిస్తున్న సినిమా 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టులో రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో సూపర్‌యోధగా తేజ కనిపిస్తారు.

తాజాగా 'మిరాయ్' కొత్త షెడ్యూల్ షూటింగ్ చిత్రీకరణ ముంబైలోని చారిత్రక గుహల్లో ప్రారంభమైంది. తేజ , ఇతర ప్రధాన పాత్రధారులు ఈ షూటింగ్‌లో పాల్గొంటున్నారని మేకర్స్ తెలిపారు.''మిరాయ్' కోసం తేజా సజ్జ పూర్తీగా మేకోవర్ అయ్యారు. 2డీ, 3డీ ఫార్మాట్స్‌లో ఎనిమిది భాషల్లో ఈ చిత్రం రిలీజ్ కానుంది'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: గౌరహరి, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, క్రియేటివ్‌ప్రొడ్యూసర్: కృతీ ప్రసాద్.

## ఆ నటుడి వల్ల కన్నీటి పర్యంతం.. అండగా విశాల్, అదే సాయి ధన్సిక ప్రేమకు కారణం



తమిళ యాక్షన్ స్టార్ విశాల్, యువ నటి సాయి ధన్షికలు తమ పెళ్లి ప్రకటన విడుదల చేశారు. కాబట్టి ఇక వారి గురించి రూమర్స్ మాట్లాడుకోవడానికి ఏమీ లేవు. కానీ..పుష్కరకాలం దాటిన ఈ జంట స్నేహం, ప్రేమగా విడదీయరాని బంధంగా మార్చిన సందర్భాలేమిటి? అంటే ఓ సందర్భాన్ని మనం గుర్తు చేసుకోవచ్చు. దీని గురించి వివరాలు తెలియాలంటే.. దాదాపు ఎనిమిదేళ్లు వెనక్కి వెళ్లాలి.నటుడు-దర్శకుడు టి రాజేందర్ (టిఆర్ అని కూడా పిలుస్తారు) తమిళనాట సీనియర్ సినీ ప్రముఖుడిగా ప్రసిద్ధి చెందారు. ప్రేమసాగరం వంటి చిత్రాల ద్వారా మనకూ గుర్తొస్తారు. వయసు, అనుభవం ఎంత ఉంటే ఏం లాభం? పరిణితి లేనప్పుడు అన్నట్టుగా ఆయన గతంలో నటి సాయి దన్షిక విషయంలో ప్రవర్తించిన తీరు పూర్తిగా ఆక్షేపణకు గురైంది.తమిళనటులు కృష్ణ, విధర్త్ ప్రధాన పాత్రల్లో నటించిన సాయి ధన్షిక కీలక పాత్ర పోషించిన విజితిరు తమిళ చిత్రం 2017లో థియేటర్లలో వచ్చింది. ఈ చిత్రంలో టి రాజేందర్ అతిధి పాత్రలో నటించారు. విడుదలకు ముందు చిత్ర యూనిట్ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసింది. ఆ సమావేశంలో మాట్లాడిన సాయి ధన్సిక తన ప్రసంగంలో వేదికపై ఉన్న ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు చెప్పింది. అయితే నటి సాయి ధన్షిక తన పేరు మర్చిపోవడం టి.రాజేందర్‌ను తీవ్ర ఆగ్రహావేశాలకు అసహనానికి గురి చేసింది. దాంతో ఆమెను అదే వేదికపైనే చెడామెడా తిట్టిపోశాడు. ఆమె అప్పట్లో రజనీ కాంత్ సినిమాలో (కబాలి) నటిస్తోంది కాబట్టి పొగరు పట్టిందంటూ తీవ్రంగా దుర్భాషలాడాడు. అయితే ధన్షిక తాను టి రాజేందర్‌ను గౌరవిస్తానని పొరపాటున పేరు మర్చిపోయానని అందుకు క్షమించాలని కోరడం ద్వారా పరిస్థితిని చక్కదిద్దేందుకు శతవిధాలా ప్రయత్నించింది. అయితే, టిఆర్ మాత్రం ఆగలేదు. తన తిట్ల పరంపరను కొనసాగించాడు పైగా సారీ అంటూ ధన్సిక చెప్పడాన్ని కూడా హేళన చేస్తూ ఆమె శారీ కట్టుకోలేదు కానీ సారీ చెబుతోంది అంటూ వివక్షాపూరిత వ్యాఖ్యలు చేశాడు. విషాదం ఏమిటంటే ఈ మాటలకు ఆమె సహనటులు సహా వేదికపై ఉన్న ప్రతి ఒక్కరూ చప్పట్లు కొట్టడం..అవమానాన్ని తట్టుకోవడానికి ప్రయత్నించిన సాయి ధన్సిక, దీంతో తీవ్రంగా చలించిపోయింది. కన్నీటి పర్యంతమైపోతూ దానిని దాచడానికి విఫలయత్నం చేసింది. ఈ ప్రెస్ మీట్ ట్విట్టర్‌లో వైరల్ అయింది.ఈ కార్యక్రమంలో టి రాజేందర్ విచక్షణా రహిత ప్రవర్తన విషయంలో ధన్షికకు తన సహనటుల నుంచి ఎటువంటి మద్దతు లభించకపోవడాన్ని నెటిజన్లు తీవ్రంగా విమర్శించారు. వేదికపై టిఆర్ ప్రవర్తనను ఖండించకుండా ఆస్వాదించిన మిగిలిన నటులు దర్శకుడు వెంకట్ ప్రభులపై కూడా నెటిజన్లు తీవ్రంగా విమర్శలు గుప్పించారు.ఇది తెలుసుకున్న తమిళ చలనచిత్ర నిర్మాతల మండలి (టిఎఫ్‌పిసి) అధ్యక్షుడు విశాల్ టి రాజేందర్ ప్రవర్తనను స్పష్టంగా ఖండించాడు 'ధన్షిక క్షమాపణలు చెప్పినా, మిస్టర్ టిఆర్ ఆమెను లక్ష్యంగా చేసుకోవడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను' అని విశాల్ అన్నాడు. అప్పటికే క్లోజ్ ఫ్రెండ్స్‌గా కొనసాగుతున్న సాయి ధన్షిక, విశాల్‌లను ఆ సంఘటన మరింత దగ్గర చేసిందని, వారి బంధం మరింత బలపడిందని అంటారు.

## తీవ్రమైన గాయా లతో రాశి ఖన్నా.. ఫోటోలు వైరల్



హీరోయిన్ రాశి ఖన్నా స్వల్పంగా గాయపడ్డారు. అందుకు సంబంధించిన ఫోటోలను ఆమె షేర్ చేశారు. ఒక సినిమా షూటింగ్‌లో కథ డిమాండ్ మేరకు చాలా రిష్క్ ఉన్న యాక్షన్ సీన్స్‌లో ఆమె పాల్గొన్నారు. అందువల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. రీసెంట్‌గా 'ది సబర్మతి రిపోర్ట్'తో మెప్పించిన ఆమె 'ఫర్జీ2' వెబ్ సిరీస్ చేస్తుంది. ఇందులో భాగంగానే ఆమెకు గాయాలు అయినట్లు సమాచారం. గాయాలతో ఉన్న ఫోటోలు షేర్ చేసిన రాశి ఖన్నా ఇలా చెప్పుకొచ్చింది. 'ఒక్కోసారి కథ డిమాండ్ చేస్తే గాయలను కూడా లెక్కచేయకూడదు. ఈ క్రమంలో మీ గాయాలు కూడా ఒక్కోసారి మీ శరీరం, మీ శ్వాస మీద ప్రభావం చూపవచ్చు.' అంటూ పోస్ట్ చేసింది. షూటింగ్‌లో చిన్నచిన్న గాయాలైనట్లు రాశి ఖన్నా తెలిపింది.

కాగా.. రాశీ ఖన్నా దాదాపు ఒక దశాబ్దం పాటు అనేక తెలుగు, తమిళ స్టార్ హీరోల చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. 2013లో హిందీ చిత్రం మద్రాస్ కేఫ్‌తో అరంగేట్రం చేసిన ముద్దుగుమ్మ.. ఆ తర్వాత సౌత్ సినిమాల్లోకి ప్రవేశించింది. ఎందుకంటే ఆమెకు హిందీలో కలిసి రాకపోవడంతో సౌత్‌వైపు అడుగులేసింది. అయితే 2022లో రుద్ర: ది ఎడ్జ్ ఆఫ్ డార్క్‌నెస్ అనే సైకలాజికల్ క్రైమ్ సిరీస్‌తో హిందీ పరిశ్రమలో రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ చిత్రంలో అజయ్ దేవగన్‌తో కలిసి నటించింది. ప్రస్తుతం తెలుగులో తెలుసు కదా అనే చిత్రంలో కనిపించనుంది. ఇందులో సిద్ధు జొన్నలగడ్డ సరసన నటిస్తోంది. ఇందులో కేజీఎఫ్ భామ శ్రీనిధి శెట్టి కూడా హీరోయిన్‌గా చేయనుంది.





# టాలీవుడ్‌లో మరో ఆసక్తికర వెబ్ సిరీస్.. ట్రైలర్ వచ్చేసింది!



**రీతూ వర్మ ప్రధాన పాత్రలో తెరకెక్కించిన వెబ్ సిరీస్ 'దేవిక అండ్ డానీ'. ఈ సిరీస్‌కు బి.కిషోర్ దర్శకత్వం వహించారు. ఈ వెబ్ సిరీస్‌ను ఫుల్ రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సిరీస్ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓటీటీలోనే విడుదల కానుంది.**

ఈ నేపథ్యంలోనే దేవిక అండ్ డానీ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చూస్తే లవ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరెకెక్కించినట్లు అర్థమవుతోంది. 'ఎవడు భయపెట్టినా.. ఎంత ప్రమాదమైనా రానీ.. వెనకడుగు వేసేదే లేదు'.. అని రీతూ వర్మ చెప్పే డైలాగ్ అభిమానుల్లో మరిన్ని అంచనాలు పెంచేసింది. జియో హాట్ స్టార్ వేదికగా ఈ సిరీస్ జూన్ 6 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ వెబ్ సిరీస్‌లో సూర్య వసిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు, కోవై సరళ, సోనియా సింగ్, గోకరాజు రమణ, శివన్నారాయణ, వైవా హర్ష, షణ్ముఖ్, అభినయ శ్రీ, మౌనిక రెడ్డి, ఐశ్వర్య కీలక పాత్రలు పోషించారు.

# చెన్నైకి పదో ఓటమి.. విజయంతో ఐపీఎల్

## 18ను ముగించిన రాజస్థాన్



**మారని అట్టడుగు స్థానం**
**విజయంతో ముగించిన రాజస్థాన్**

ఇప్పటిదాకా ఐపీఎల్‌లో అప్రాధాన్య మ్యాచ్ అంటూ ఏదీ లేదు. తొలిసారిగా ప్లేఆఫ్స్‌తో సంబంధం లేని రెండు జట్లు మంగళవారం తలపడ్డాయి. ఈ పోరులో చెన్నైపై రాజస్థాన్ రాయల్స్ పైచేయి సాధించింది. ఆలస్యంగా జట్టులోకి వచ్చి మెరుపులు మెరిపిస్తున్న ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్ ధాటిగా ఆడి చెన్నైకి మెరుగైన స్కోరే అందించినా.. వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్ మరింతగా రెచ్చిపోవడంతో విజయం రాజస్థాన్‌నే వరించింది. కొన్ని వారాలుగా పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతున్న చెన్నై.. ఈ మ్యాచ్‌లో గెలిచి రాజస్థాన్‌ను వెనక్కి నెట్టాలని గట్టిగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. తన చివరి మ్యాచ్‌లో గెలిచిన రాయల్స్ 8 పాయింట్లతో లీగ్‌ను ముగించింది.
ఛేదనను ధాటిగా ఆరంభించి, మధ్యలో గాడి తప్పడం ద్వారా ఈ సీజన్లో చాలా మ్యాచ్‌లను దూరం చేసుకున్న రాజస్థాన్ రాయల్స్.. మంగళవారం నామమాత్రపు మ్యాచ్‌లో చెన్నైపై నిలకడగా ఆడి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. యువ ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ (57; 33 బంతుల్లో 4×4, 4×6), యశస్వి జైస్వాల్ (36; 19 బంతుల్లో 5×4, 2×6) మెరుపులకు సంజు శాంసన్ (41; 31 బంతుల్లో 3×4, 2×6) కెప్టెన్ ఇన్నింగ్స్ తోడవడంతో 188 పరుగుల లక్ష్యాన్ని 17.1 ఓవర్లలోనే 4 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ధ్రువ్ జురెల్ (31 నాటౌట్; 12 బంతుల్లో 2×4, 3×6) కూడా సత్తా చాటాడు. మొదట చెన్నై 8 వికెట్లకు 187 పరుగులు చేసింది. ఆయుష్ మాత్రే (43; 20 బంతుల్లో 8×4, 1×6), డెవాల్డ్ బ్రెవిస్ (42; 25 బంతుల్లో 2×4, 3×6), శివమ్ దూబె (39; 32 బంతుల్లో 2×4 2×6) రాణించారు. రాజస్థాన్ బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఆకాశ్ మధ్వాల్ (3/29), యుధ్వీర్ సింగ్ (3/47) మెరిశారు.


రాయల్స్ అలవోకగా..: 188 పరుగుల లక్ష్యం పెద్దదే అయినా.. రాయల్స్ ఓపెనర్ల దూకుడుతో అది చిన్నదైపోయింది. ఆరంభంలో జైస్వాల్ చెలరేగిపోతే.. అతను ఔటయ్యాక వైభవ్ అందుకోవడంతో చెన్నై బౌలర్లకు చుక్కలు కనిపించాయి. అన్షుల్ కాంబోజ్ వేసిన రెండో ఓవర్లో సిక్సర్ బాదిన జైస్వాల్.. ఖలీల్ వేసిన మూడో ఓవర్లో 4, 4, 6, 4తో రెచ్చిపోయాడు. అతణ్ని తర్వాతి ఓవర్లో కాంబోజ్ ఔట్ చేసినా.. చెన్నైకి ఉపశమనం లేకపోయింది. కెప్టెన్ సంజు శాంసన్‌తో కలిసి వైభవ్ రాయల్స్‌ను తిరుగులేని స్థితికి తీసుకెళ్లాడు. తన శైలికి విరుద్ధంగా ఆరంభంలో ఆచితూచి ఆడిన వైభవ్.. స్పిన్నర్ నూర్ వేసిన 6, 4, 4 బాది టాప్ గేర్ అందుకున్నాడు. ఇక అతణ్ని ఆపడం చెన్నై బౌలర్ల వల్ల కాలేదు. మరో ఎండ్‌లో శాంసన్ కూడా సమయోచితంగా షాట్లు ఆడడంతో 13 ఓవర్లకు రాజస్థాన్ 134/1తో లక్ష్యం దిశగా సాగింది. వైభవ్ 27 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. అశ్విన్ ఒకే ఓవర్లో శాంసన్, వైభవ్‌లను ఔట్ చేసినా.. పరాగ్ (3) సైతం ఎంతోసేపు నిలవకపోయినా రాయల్స్‌కు ఇబ్బంది లేకపోయింది. సాధించాల్సిన రన్‌రేట్ అదుపులోనే ఉండడంతో జురెల్ స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిపించి చెన్నైకి అవకాశం లేకుండా చేశాడు. 17 బంతులుండగానే రాయల్స్ ఛేదన పూర్తయింది.

మెరిసిన ఆ ముగ్గురూ..: మొదట టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన చెన్నై.. ఓవైపు క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతున్నా, మరోవైపు వేగంగా పరుగులు సాధిస్తూ మెరుగైన స్కోరు సాధించింది. ఈ సీజన్లో ఆలస్యంగా జట్టులోకి వచ్చి అదరగొడుతున్న ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్ మరోసారి మెరుపులు మెరిపించారు. శివమ్ దూబె సైతం కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే ఆరంభం, ముగింపులో మాత్రం రాజస్థాన్ బౌలర్లదే పైచేయి అయింది. పేలవ ఫామ్‌లో ఉన్న కాన్వే (10)తో పాటు తన తొలి మ్యాచ్‌లో విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన ఉర్విల్ పటేల్ (0)లను వరుస బంతుల్లో ఔట్ చేసిన యుధ్వీర్.. చెన్నైకి చెక్ పెట్టాడు. అశ్విన్ (13), జడేజా (1) సైతం ఎంతోసేపు నిలవలేకపోయారు. కానీ ఆయుష్ మాత్రే ఆరంభం నుంచే చెలరేగి ఆడడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఎనిమిదో ఓవర్లో అయిదో వికెట్ కోల్పోయే సమయానికే చెన్నై 78 పరుగులు చేసింది. ఈ దశలో బ్రెవిస్, దూబె కొంచెం ఆచితూచి ఆడడంతో స్కోరు వేగం కొంత తగ్గింది. కానీ కుదురుకున్నాక బ్రెవిస్ భారీ షాట్లు ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. దూబె కూడా వేగం పెంచడంతో 13 ఓవర్లకు 133/5తో మెరుగైన స్థితికి చేరుకుంది. వీరి ఊపు చూస్తే చెన్నై సులువుగా 200 దాటేస్తుందనిపించింది. కానీ బ్రెవిస్ ఔటయ్యాక స్కోరు వేగం తగ్గింది. ఆకాశ్ మధ్వాల్ పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు బ్రెవిస్, దూబెలను ఔట్ చేసి.. సీఎస్కే 200 ఆశలకు గండికొట్టాడు. చివరి 3 ఓవర్లలో చెన్నై 3 వికెట్లు కోల్పోయి 17 పరుగులే చేయగలిగింది. ధోని (16; 17 బంతుల్లో 1×6) చాలాసేపు క్రీజులో ఉన్నా ధాటిగా ఆడలేకపోయాడు.

చెన్నై ఇన్నింగ్స్: ఆయుష్ మాత్రే (సి) మఫాకా (బి) తుషార్ 43; కాన్వే (సి) పరాగ్ (బి) యుధ్వీర్ 10; ఉర్విల్ (సి) మఫాకా (బి) యుధ్వీర్ 0; అశ్విన్ (సి) హెట్‌మయర్ (బి) హసరంగ 13; జడేజా (సి) జురెల్ (బి) యుధ్వీర్ 1; బ్రెవిస్ (బి) మధ్వాల్ 42; దూబె (సి) జైస్వాల్ (బి) మధ్వాల్ 39; ధోని (సి) తుషార్ (బి) మధ్వాల్ 16; అన్షుల్ నాటౌట్ 5; నూర్ నాటౌట్ 2; ఎక్స్‌ట్రాలు 16 మొత్తం: (20 ఓవర్లలో 8 వికెట్లకు) 187; వికెట్ల పతనం: 112, 212, 368, 470, 578, 6137, 7180, 8185; బౌలింగ్: తుషార్ దేశ్‌పాండే 40331; యుధ్వీర్ 40473; మఫాకా 20220; హసరంగ 40271; రియాన్ పరాగ్ 20260; ఆకాశ్ మధ్వాల్ 40293

రాజస్థాన్ ఇన్నింగ్స్: యశస్వి (బి) కాంబోజ్ 36; వైభవ్ (సి) జడేజా (బి) అశ్విన్ 57; శాంసన్ (సి) బ్రెవిస్ (బి) అశ్విన్ 41; పరాగ్ (బి) నూర్ అహ్మద్ 3; జురెల్ నాటౌట్ 31; హెట్‌మయర్ నాటౌట్ 12; ఎక్స్‌ట్రాలు 8 మొత్తం: (17.1 ఓవర్లలో 4 వికెట్లకు) 188; వికెట్ల పతనం: 137, 2135, 3138, 4158; బౌలింగ్: ఖలీల్ 30350; అన్షుల్ కాంబోజ్ 30211; అశ్విన్ 40412; నూర్ అహ్మద్ 30421; పతిరన 2.10220; జడేజా 20270

# అరుదైన రికార్డ్‌కు ఒక అడుగు దూరంలో ఎంఎస్ ధోని



**ఎంఎస్ ధోని మరో సిక్స్ బాదితే పొట్టి ఫార్మాట్లో 350 సిక్స్‌లు కొట్టిన బ్యాటర్ల జాబితాలో చేరతాడు.**

ఎంఎస్ ధోని మరో మైలురాయికి అడుగు దూరంలో ఉన్నాడు. ఇప్పటి వరకు 403 టీ20 మ్యాచ్‌లు ఆడిన ధోని.. 349 సిక్స్‌లు కొట్టాడు. మరో సిక్సర్ బాదితే 350 సిక్స్‌లు కొట్టిన బ్యాటర్ల క్లబ్‌లో చేరతాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఈ రోజు రాత్రి దిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ , రాజస్తాన్ రాయల్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లోనే ధోని అరుదైన ఈ రికార్డును సాధిస్తాడని అభిమానులు ఆశతో ఉన్నారు. ఓవరాల్‌గా ఈ జాబితాలో చేరిన 34వ బ్యాటర్‌గా, రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ , సూర్యకుమార్ యాదవ్ తర్వాత నాలుగో భారత ఆటగాడిగా నిలుస్తాడు. క్రిస్ గేల్ 463 మ్యాచ్‌ల్లో 1,056 సిక్స్‌లతో మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు.

ముంబయి ఇండియన్స్‌పై విజయంతో చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించింది. కానీ తర్వాత మ్యాచుల్లో ఓడిపోతూ వచ్చింది. 12 మ్యాచుల్లో 3 విజయాలు మాత్రమే సాధించింది. దీంతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చివరి స్థానానికి పడిపోయింది. ఈ రోజు జరిగనున్న మ్యాచ్‌లో రాజస్తాన్‌ను ఓడిస్తే.. చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో పది నుంచి ఎనిమిదో స్థానానికి చేరుకుంటుంది. రాజస్తాన్ రాయల్స్ చివరి స్థానానికి పడిపోతుంది. వరుసగా రెండు సీజన్లలో ప్లేఆఫ్స్‌నకు చేరుకోకపోవడం చెన్నైకి ఇదే ప్రథమం. ఈ సీజన్‌లో ధోని కూడా బ్యాటర్‌గా, కెప్టెన్‌గా ఎత్తుపల్లాలను చవిచూశాడు. రుతురాజ్ గైక్వాడ్ గాయంతో ఐపీఎల్ నుంచి వైదొలిగాక ధోని సారథ్య బాధ్యతలు స్వీకరించాడు. తాను ఆడిన 12 మ్యాచుల్లో 180 పరుగులు చేశాడు. గత నెలలో ఒక ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డునూ గెలుచుకున్నాడు.



# ముంబయి జట్టులోకి ఆ

## ముగ్గురికి బదులు ఈ ముగ్గురు!

**ముంబయి ఇండియన్స్ జట్టు.. విల్‌జాక్స్, రికెల్‌టన్, కార్బిన్ బాష్ స్థానంలో బెయిర్ స్టో, రిచర్డ్ గ్లీసన్, చరిత్ అసలంకతో ఒప్పందం కుదుర్చుకుంది.**

విదేశీ ఆటగాళ్ల గైర్హాజరీ నేపథ్యంలో ముంబయి ఇండియన్స్ .. జానీ బెయిర్ స్టో, రిచర్డ్ గ్లీసన్, చరిత్ అసలంకతో ఒప్పందం కుదుర్చుకుంది. భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ ఓ వారం రోజుల పాటు వాయిదా పడిన విషయం తెలిసిందే. తాజాగా పునఃప్రారంభమైన తర్వాత విల్‌జాక్స్, రికెల్‌టన్, కార్బిన్ బాష్ తిరిగి ముంబయి జట్టులో చేరలేదు. అందుకే వీరి స్థానాల్లో కొత్త ఆటగాళ్లను ముంబయి తీసుకుంది. ఇంగ్లాండ్, వెస్టిండీస్ మధ్య జరగనున్న వన్డే సిరీస్‌లో విల్‌జాక్స్ పాల్గొనాల్సి ఉంది. అందుకే అతడు తిరిగి భారత్ రాలేకపోతున్నాడు. అలాగే దక్షిణాఫ్రికా ఆటగాళ్లైన రికెల్‌టన్, కార్బిన్ బోష్.. ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌లో తలపడనున్నారు. దీంతో వీరు సైతం తిరిగి ఐపీఎల్‌లో పాల్గొనలేకపోతున్నారు.

బెయిర్‌స్టో గత ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ తరఫున బరిలోకి దిగాడు. 2025 సీజన్‌లో మాత్రం అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు. ప్రస్తుతం ముంబయి అతడితో 5.25 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది. ముంబయి ఇండియన్స్‌ను ప్లేఆఫ్స్‌నకు చేర్చడానికి బెయిర్‌స్టో కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది. రిచర్డ్ గ్లీసన్‌ను రూ.కోటికి ముంబయి సొంతం చేసుకుంది. అతడు గత సీజన్‌లో కొంతకాలం చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో కొనసాగాడు. చరిత్ అసలంకకు రూ.75 లక్షలు చెల్లించనుంది. చరిత్‌కు ఇదే తొలి ఐపీఎల్ సీజన్.
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , గుజరాత్ టైటాన్స్ , పంజాబ్ కింగ్స్ ఇప్పటికే తమ ప్లేఆఫ్స్ బెర్తులను ఖాయం చేసుకున్నాయి. ముంబయి ఇండియన్స్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. మే 21న దిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో, మే 26న పంజాబ్‌కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌లోనూ విజయం సాధించడంపై ముంబయి ఇండియన్స్ ప్లేఆఫ్స్‌నకు చేరుకునే విషయం ఆధారపడి ఉంది.

## అలాంటి వారిని రిటైన్ చేసుకోవద్దు: మహమ్మద్ కైఫ్

**గాయాలపాలయ్యే అవకాశం ఉన్న ఆటగాళ్లను పెద్ద మొత్తాలు వెచ్చించి ఆయా ఫ్రాంఛైజీలు రిటైన్ చేసుకోకూడదని మహమ్మద్ కైఫ్ సూచిస్తున్నాడు**

సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఓటమి పాలైంది. ఈ పరాజయంతో లఖ్‌నవూ ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఆటగాళ్ల గాయాల వల్లే తమ టీమ్‌కు ఈ పరిస్థితి వచ్చిందని రిషభ్ పంత్ మ్యాచ్ అనంతరం అన్నాడు. మయాంక్ యాదవ్, మోసిన్‌ఖాన్ లాంటి బౌలర్ల సేవలు అందుబాటులో లేకపోవడం జట్టుకు చేటు చేసిందని అభిప్రాయం వ్యక్తంచేశాడు. దీనిపై టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ స్పందించాడు. అలాంటి ఆటగాళ్లను పెద్దమొత్తాలు వెచ్చించి ఫ్రాంఛైజీ యాజమాన్యాలు రిటైన్ చేసుకోకూడదన్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ రూ.21 కోట్లతో నికోలస్ పూరన్, రూ.11 కోట్లతో రవి బిష్ణోయ్, మయాంక్ యాదవ్, రూ.4 కోట్లు వెచ్చించి మోసిన్ ఖాన్, ఆయుష్ బదోనీని రిటైన్ చేసుకుంది. మయాంక్ యాదవ్ కొన్ని మ్యాచ్‌లకు మాత్రమే అందుబాటులో ఉండగా, మోసిన్ ఖాన్ ఇప్పటివరకు కనీసం ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అలాగే లఖ్‌నవూ వేలంలో దక్కించుకున్న ఆకాశ్ దీప్ కూడా ఈ సీజన్‌లో అందుబాటులో లేకుండా పోయాడు.
'క్రికెట్‌లో ఇవన్నీ సహజమే'
'ఇది మా బెస్ట్ సీజన్ అవుతుందని అనుకున్నాం. కానీ చాలామంది ఆటగాళ్లు గాయాల వల్ల టీమ్‌కు అందుబాటులో లేకుండా పోయారు. ఈ ఖాళీలను మేం సరిగా భర్తీ చేయలేకపోయాం. నిజానికి మేం ఈ విషయాల గురించి అసలు మాట్లాడకూడదు అనుకున్నాం. కానీ క్రికెట్‌లో ఇవన్నీ సహజమే. మేం ఆడిన విధానంపై గర్వంగానే ఉన్నాం. నెగిటివ్ అంశాలను పక్కనపెట్టి, సానుకూల ధోరణిలోనే ముందుకు సాగుతాం' అని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ సారథి రిషభ్ పంత్ అన్నాడు.

'బౌలింగ్ దళమంతా గాయాలతోనే..'
'నేనైతే సీజన్ మొత్తం ఆడే ఆటగాళ్ల కోసం డబ్బు వెచ్చించడానికి మొగ్గు చూపుతాను. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టు బౌలింగ్ దళమంతా గాయాలతోనే సతమతమవుతోంది. ఆటగాళ్లకు గాయాలు కావని నేను చెప్పడం లేదు. కానీ ఎక్కువగా గాయాలపాలయ్యే అవకాశమున్న ఆటగాళ్లను పెద్ద మొత్తం వెచ్చించి రిటైన్ చేసుకునే బదులు, వారిని వేలంలో తీసుకుంటేనే బాగుంటుంది' అని మహమ్మద్ కైఫ్ తన అభిప్రాయం వ్యక్తం చేశాడు.

